క్లుప్తంగా

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



భిక్కనూరు: జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేయడంతో పాటు మేధావులు, విద్యావంతుల సలహాలు, సూచనలు పాటించి గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా మార్చేందుకు కృషిచేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. గురువారం ఆయనను కామారెడ్డి బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు గజ్జెల భిక్షపతి, అతిమాముల శ్రీధర్ సన్మానించారు. రాష్ట్రంలోనే జిల్లా గ్రంథాలయాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఎల్లారెడ్డిరూరల్: మండలంలో నూతన ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన వారిని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా గురువారం సన్మానించారు. గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉద్యోగాలు పొందిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలకంఠం, శ్రీనివాస్, నాయకులు విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు..



బీబీపేట: మండల కేంద్రానికి చెందిన సంతోష్, జనగామ గ్రామానికి చెందిన బోదాసు శ్యాంకుమార్ ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించడంతో పలువురు గ్రామ యువకులు వారిని ఘనంగా సన్మానించారు. గ్రామాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు..



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్‌ను సొసైటీ పాలకవర్గ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, డైరెక్టర్లు గోపి, కిరాణ వర్తక సంఘం నాయకులు, కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు అమోఘం



భిక్కనూరు: ప్రజలకు పోస్టల్ సిబ్బంది చేస్తున్న సేవలు అమోఘమని భారతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లింగాల రాజబాబుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ తపాల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తపాల సిబ్బందిని శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో భారతీ ఫౌండేషన్ ప్రతినిధులు రాకేశ్, శ్రీనివాస్, రాజు, నరేశ్, సురేష్, చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

భూముల పరిశీలన



లింగంపేట: మండల కేంద్రంలో ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం కోసం దరఖాస్తు చేసుకున్న భూములను ఎంపీవో మలహరి గురువారం పరిశీలించారు. గ్రామంలోని ప్లాట్లు, భూముల వద్దకు వెళ్లి యజమానుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట కార్యదర్శి, గ్రామ పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

శివపార్వతుల కల్యాణం



నాగిరెడ్డిపేట: మండలంలోని రాఘవపల్లిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద గురువారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తుల విగ్రహాలను ఉంచి వేదమంత్రోచ్ఛరణాల మధ్య కల్యాణం చేపట్టారు. దీంతోపాటు అమ్మవారికి మహిళలు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.



పోచారం: బతుకమ్మ ఆడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కామారెడ్డి: వివేకానంద కాలనీలో..

బాన్సువాడ: సరస్వతి ఆలయం వద్ద..

బీర్కూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పిట్లంలో..



పిట్లంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నాగిరెడ్డిపేట: గోలిలింగాలలో..

సదాశివనగర్: వజ్జపల్లిలో..

ఎల్లారెడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

లింగంపేటలో బతుకమ్మతో యువతులు

గంగమ్మ ఒడికి గౌరమ్మ..

గంగమ్మ గంగమ్మ కోల్.. గవ్వాలాదంగా కోల్, నాగుల పంచమి నాదు ఉయ్యాలో.. నరులొక్క పొద్దు ఉయ్యాలో.., బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ జిల్లాలో సద్దుల బతుకమ్మ సంబురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలు, ఆనందోత్సహాలతో పూజించిన గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మలను ప్రధాన చౌరస్తాల్లో ఉంచి బతుకమ్మ ఆడారు. అనంతరం స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



కామారెడ్డిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో బతుకమ్మలతో మహిళలు



సర్వ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నాగిరెడ్డిపేట మండలం తాండూరులో..



కామారెడ్డి: వేణుగోపాలస్వామి రోడ్డులో ..



కామారెడ్డి: విద్యానగర్‌లో బతుకమ్మతో తల్లీ కూతురు



బ్రాహ్మణపల్లిలో..



మహమ్మద్‌నగర్‌లో..



జిల్లా కేంద్రంలో చైర్‌పర్సన్ ఇందుప్రియ



కామారెడ్డి: సద్దుల బతుకమ్మతో..



విద్యానగర్ కాలనీలో..



రామేశ్వర్‌పల్లిలో బతుకమ్మతో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి



చిన్నమల్లారెడ్డిలో..



బీబీపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రాజంపేటలో..



దేవునిపల్లిలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వనిత



జిల్లా కేంద్రంలో వివిధ ఆకృతులలో బతుకమ్మలు



ఎల్లారెడ్డి: అన్నాసాగర్‌లో పూజలు చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు



తాడ్వాయిలో పూజలు చేస్తున్న భక్తులు



బీబీపేట: జనగామలో హోమం చేస్తున్న స్వాములు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మండపాల్లో నెలకొన్న అమ్మవారికి భక్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లారెడ్డిలోని అన్నాసాగర్‌లో డీఎస్పీ శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకున్నారు. మండపాల నిర్వాహకులు హోమం, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్‌లో అష్టదశ శక్తి పీఠాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.



బాన్సువాడ: దేశాయిపేట్‌లో..



బొర్లంలో పూజలు చేస్తున్న భక్తులు



మద్నూర్‌లో దాండియా ఆడుతున్న మహిళలు



దేవునిపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



దేశాయిపేట్‌లో..

కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు

నాగిరెడ్డిపేట: మండలంలోని అచ్చాయపల్లిలో ఇటీవల చేపట్టిన డిజిటల్ కార్డ్ సర్వేకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నారు. నలుగురు కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. మండల కేంద్రంలోని ఈ–పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఆన్‌లైన్ ప్రక్రియను ఎంపీడీవో ప్రభాకరచారి గురువారం పరిశీలించారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. సకాలంలో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.



ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో

రతన్ టాటాకు ఘన నివాళి



బీబీపేట: తన వ్యాపారంలో సగానికి పైగా ట్రస్టు ద్వారా సమాజ సేవ చేస్తూ పలువురు యువతకు రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని బీబీపేట యువకులు పేర్కొన్నారు. రతన్ టాటా గురువారం మృతి చెందడంతో ఆయన మృతికి సంతాపంగా ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ సంతోష్‌గౌడ్, దేవరాజు, హరీశ్, సుధీర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా కంది పంట



తాడ్వాయి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో వేసిన కందిపంట ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది ఎక్కువ లాభాలు పొందవచ్చని ఆశతో చాలా మంది రైతులు కంది పంటపై ఆసక్తి చూపుతున్నారు. ఈ సీజన్‌లో రైతులు తాడ్వాయి మండలంలో 2వేల ఎకరాల్లో పంటను సాగు చేశారు. ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో ఈ పంటపై ఆసక్తి చూపారు. ఎకరానికి 8నుంచి 10క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తం

విధుల్లో చేరిన ఇద్దరు ఏఈలు

నాగిరెడ్డిపేట: మండలానికి సంబంధించి ఇరిగేషన్, మిషన్ భగీరథకు సంబంధించి ఇద్దరు ఏఈలు గురువారం విధుల్లో చేరినట్లు ఎంపీడీవో ప్రభాకరచారి తెలిపారు. ఇరిగేషన్ ఏఈగా అక్షయ్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈగా రాజ్‌కుమార్ నియామకమైనట్లు పేర్కొన్నారు.

చెరుకు సాగుకు ప్రోత్సాహం



నిజాంసాగర్: చెరుకు పంట సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నామని మాగి గాయత్రి కేన్ మేనేజర్ వెంగల్‌రెడ్డి అన్నారు. గురువారం మాగి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీ ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2024–25 ఏడాదికి చెరుకు సాగుకు విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు.

గ్రంథాలయ చైర్మన్‌కు వినతి

భిక్కనూరు: మండల కేంద్రంలోని పాత దళితవాడలో మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డిని గురువారం కలసి వినతిపత్రం అందజేశారు. దళితవాడలో యువత చాలామంది పోటీ పరీక్షలకు హాజరవుతున్నారని వారి కోసం మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం చైర్మన్‌ను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో నాగరాజు, దప్పు రవి, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి అమ్మవారి పల్లకీ సేవ



ఎల్లారెడ్డి: పట్టణంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి పల్లకీ సేవ కార్యక్రమాన్ని భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఊరేగించారు. మహిళలు దాండియా ఆటలు ఆడారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

బీబీపేట: మండలంలోని యాడారం జీపీ కార్మికులకు అదే గ్రామానికి చెందిన ధర్మగారి కుమారస్వామిగౌడ్ దంపతులు దసరా సందర్భంగా నూతన దుస్తులను గురువారం పంపిణీ చేశారు. అంతే కాకుండా గ్రామంలో బతుకుదెరువు కోసం వచ్చిన వేరే రాష్ట్రాల కార్మికులకు దుస్తులను అందజేశారు. ప్రతి ఏడాది ఇలాగే దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో చోటు



ఏనుగు బాపురెడ్డి మధుసూదన్‌రెడ్డి గడ్డం రమేశ్‌రెడ్డి

భిక్కనూరు: పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో భిక్కనూరు మండలంలో పనిచేస్తున్న 16 మంది ఉపాధ్యాయులకు చోటు లభించింది. అందులో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏనుగు బాపురెడ్డి, రెడ్డిగారి మధుసూదన్‌రెడ్డి, గడ్డం రమేశ్‌రెడ్డి నియమితులయ్యారు. వీరికి రాష్ట్ర నాయకత్వం నియామకపత్రాలు అందజేసింది. సంఘం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు అన్నారు.